వుదయం



# అత్యంత వైభవంగా నాగులమ్మ జాతర మహోత్సవం...

**- నాగులమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం నాగుల పేట గ్రామంలో సోమవారం నిర్వహించిన నాగులమ్మ జాతర మహోత్సవంలో పాల్గొని నాగులమ్మ తల్లి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా విచ్చేసిన జువ్వాడి కృష్ణారావు కు అర్చకులు బ్రహ్మన్నగారి శంకర్ శర్మ బ్రహ్మన్నగారి కిషన్ శర్మ లు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అన్న ప్రసాద వితరణ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ నాగులమ్మ తల్లి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం రాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ నాయకులు మంతెన గంగనర్సయ్య నవీన్ రెడ్డి స్వామి వెంకటి జలీ వెంకటేష్ గౌడ్ శంకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు భక్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ౨౦ లక్షల నిధులతో మహిళా సంఘాల భవన నిర్మాణానికి శంకుస్థాపన...

**- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మార్చి 23 (వుదయం ప్రతినిధి) జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట మోతే గ్రామాల్లో ఒక్కో మహిళా సంఘానికి 10 లక్షల రూపాయల చొప్పున రూరల్ మండలం తిమ్మాపూర్ లో 20 లక్షలతో రెండు పోరండ్ల గ్రామంలో 20 లక్షలతో రెండు సోమనపల్లి గ్రామంలో 10 లక్షలతో ఒకటి తాటిపల్లి గ్రామంలో 20 లక్షలతో రెండు మహిళా సంఘాల నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి రైల్వే స్టేషన్ కు అతి దగ్గరగా ఉన్న అంబారీపేట గ్రామ అటవీ ప్రాంతంలో అర్బన్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చి కఠిన నిబంధనలు పెట్టడం వల్ల ఉపాధి హామీ కూలీలకు గ్రామాల అభివృద్ధికి ఆటంకంగా మారిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అండగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు జగిత్యాల దగ్గరలో ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా వృత్తి విద్య కోర్సుల్లో నైపుణ్యం సాధించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు పేదల సొంతింటి కల సాకారం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని జగిత్యాల నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందన్నారు ముఖ్యమంత్రి తో కలిసి పని చేసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు మహిళలకు మహిళా సంఘాల భవనాలతో పాటు 30 లక్షలతో గోదాం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం మని అవసరమైనపుడు శుభ కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆరు కిటికీలతో ప్లాన్ రూపొందించడం జరిగిందని జగిత్యాల మండలానికి 35 మహిళా సంఘ భవనాలు మంజూరు ఆనందదాయకం అన్నారు తెలంగాణ రాష్ట్రం జీఎస్టీ రూపంలో కేంద్రానికి చెల్లించే పన్నుల్లో 41 శాతం రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటా మాత్రమే కేంద్రం నుండి మంజూరు చేస్తుందని తాటిపల్లి గ్రామంలో మహిళా సంఘాల అభ్యున్నతికి సోలార్ యూనిట్ మంజూరు చేయడం జరిగిందని తద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే నూతన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి ఎంపీఓ వాసవి సర్పంచులు గంగాధర్ మహేష్ నక్క హరీష్ చెవుల గంగన్న బొలిశెట్టి గంగారెడ్డి ఏఈ లు రాజమల్లయ్య విజయ్ ఆర్ఐ లు నరేందర్ భూమయ్య, నాయకులు దామోదర్ రావు ఎల్లారెడ్డి నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం రౌతు గంగాధర్ సందీప్ రావు ములసపు మహేష్ ఉప సర్పంచులు వార్డు సభ్యులు మహిళ సంఘాల సభ్యులు అధికారులు ఏపిఎం తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్‌లను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ గా జువ్వాడి సోదరుల ఆశీస్సులతో బాధ్యతలు చేపట్టిన తిరుమల వసంత గంగాధర్ లను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా టీం యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి మంచి మెజారిటీతో సీట్లు కట్టబెట్టిన కోరుట్ల పట్టణ ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ప్రజా ప్రభుత్వం మద్దతుతో జువ్వాడి సోదరుల నాయకత్వంలో కోరుట్ల మున్సిపల్ చైర్మన్ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణం అన్ని రంగాల్లో సర్వతో ముఖాబివృద్ధి చెందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి ఎడ్ల నవీన్ యూత్ కాంగ్రెస్ నాయకులు కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముహమ్మద్ నసీర్ మెట్‌పల్లి మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మిట్టపల్లి భూమేష్ మల్లాపూర్ మండల ఉప సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి బానావత్ శ్రీనివాస్ నాయక్ శ్రీ వెంకటేశ్వర దేవాలయ డైరెక్టర్ చిలువేరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు...

**- బిజెపి బుగ్గారం మండల అధ్యక్షులు మెడవేణి శ్రీధర్**



జగిత్యాల మార్చి 23 (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అవినీతి ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తే వారిని అక్రమ అరెస్టులతో అణచి వేయలేరని భారతీయ జనతా పార్టీ బుగ్గారం మండల అధ్యక్షులు మెడవేణి శ్రీధర్ మండిపడ్డారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు ప్రభుత్వం పోలీసులను ప్రయోగించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన విమర్శించారు సోమవారం ఉదయం మండల కమిటీ సభ్యులతో కలిసి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండగా పోలీసులు వారిని అడ్డుకుని ముందస్తు అరెస్టు చేశారు ఈ సందర్భంగా మెడవేణి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టులతో భయపెట్టాలని చూడటం సిగ్గుచేటన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిని అక్రమాలను ప్రజల ముందు ఎండగట్టే వరకు బీజేపీ విశ్రమించదన్నారు పోలీసు బలగాలతో ఉద్యమాలను ఆపాలని భావించడం ప్రభుత్వ అవివేకమేనని ఎద్దేవా చేశారు అరెస్టు చేసిన బిజెపి ఉపాధ్యక్షులు మందపల్లి శ్రీనివాస్ కప్పల నరేష్ కప్పల మల్లేష్ ఇలాసాగరం పోచరాజు పలువురు బిజెపి ముఖ్య కార్యకర్తలను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ప్రజానేత కీ"శే" పులకుర్తి తిరుమల్ రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన

**- మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్**

**- వైస్ చైర్మన్ మాల నర్సింహులు**



అలంపూర్ మార్చి 23 (వుదయం ప్రతినిధి): అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో జోల్లబ్బాయి కీర్తి షాపింగ్ మాల్ ఎదుట ఏర్పాటు చేసిన ప్రజా నేత, రాజకీయ గురువు కీర్తిశేషులు పులకుర్తి తిరుమల్ రెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపాలిటీ చైర్మన్ సి.ఎమ్.సురేష్, వైస్ చైర్మన్ మాల నర్సింలు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ మా రాజకీయ గురువు కీర్తిశేషులు పులకుర్తి తిరుమల్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా నేర్పిన విలువలు, ప్రజా సేవ నిరంతరం మా వెంటనే ఉంటాయని, ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని, ఆయన ఆశయాలను లక్ష్యాలను తూచ తప్పకుండా పాటిస్తూ ప్రజల కోసం పనిచేస్తామని, ఆయన ఆశయాలే మాకు ఆదర్శవంతమని, మా గురువు ఆశయాలను పాటించి ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, వేమారెడ్డి, నాగర్ దొడ్డి వెంకట రాములు, ఉండే కారి మల్లయ్య, భద్రయ్య, నాగన్న గౌడ్, జొల్లబ్బాయి, ప్రతాపరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మధు మాస్టర్, జిల్లా కో- ఆర్డినేటర్ కురవపల్లయ్య, దేవర జయన్న, తూపత్రాల బుడ్డన్న, యోబు, అంజి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి నేత సురభి నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు...



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి పట్టణ నడిబొడ్డున గల నాగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సురభి నవీన్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన బొమ్మల మధు ఇటీవల గల్ఫ్ దేశం ఖతర్ లో మృతి చెందగా ఆయన మృతదేహం సోమవారం మాదాపూర్ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి గల్ఫ్ ఎన్ఆర్ఐ పాలసీ ద్వారా మృతుని కుటుంబానికి అందాల్సిన ప్రభుత్వ సహాయాన్ని తక్షణం అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ మేరకు ఉన్నతాధికారులతో టెలిఫోన్ ద్వారా మాట్లాడారు అనంతరం ఇటీవల మరణించిన యూట్యూబర్ వైష్ణవి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఇట్టి పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యుడు చేపూరి కృష్ణారెడ్డి పడాల లచ్చన్న గణేష్ మాజీ సర్పంచ్ గడ్డం మల్లారెడ్డి ఇమ్మడి మహేష్ గంగ మల్లయ్య మల్లేశం మారంపల్లి భూమయ్య కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పన్ను బకాయిలను సకాలంలో చెల్లించాలి...

**- జిల్లా అదన కలెక్టర్ (లోకల్ బాడీ) బి రాజా గౌడ్**



జగిత్యాల మార్చి 23 (వుదయం ప్రతినిధి) జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) బి రాజా గౌడ్ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్లోని జిల్లా గ్రంథాలయ సంస్థ సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశానికి సంబంధిత జిల్లా అధికారులు గ్రంథాలయ సంస్థ అధికారులు మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు అనంతరం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) బి రాజా గౌడ్ మాట్లాడుతూ 2025-2026 సంవత్సరానికి సంబంధించి గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలలో నిబంధనల ప్రకారం చెల్లించవలసిన ఎనిమిది శాతం గ్రంథాలయ పన్ను బకాయిలను గ్రంథాలయ సంస్థకు సకాలంలో పూర్తిగా చెల్లించుటకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఏ సరిత జిల్లా స్థాయి అధికారులు మున్సిపల్ కమిషనర్లు జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైస్ బ్యాగ్ ఛాలెంజ్ పోస్టర్ ఆవిష్కరణ...



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) దేశం కోసం దేశా స్వాతంత్రం కోసం బలిదానం చేసిన భగత్ సింగ్ సుఖ్ దేవ్ రాజ్ గురు ప్రాణత్యాగానికి గుర్తుగా వారిని స్మరిస్తూ సోమవారం బలిదాన్ దివాస్ సందర్భంగా మన ప్రాంతంలోని ఎవరు ఆకలితో బాధపడకుండా ప్రతి ఒక్కరికి ప్రతి రోజు అన్నాన్ని (అన్నదానం) అందించాలనే ఉద్దేశ్యంతో మెట్పల్లి రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహ రావు చేతుల మీదుగా రైస్ బ్యాగ్ ఛాలెంజ్ పోస్టర్ ను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు నిరుపేదలకు రోజు కూలీలకు హాస్పిటల్ కు వచ్చే పేషెంట్ లకు ప్రతి ఒక్కరికి ప్రతిరోజు అన్నదానాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి కడుపునిండా భోజనం పెట్టాలనే ఉద్దేశ్యంతో రైస్ బ్యాగ్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు అమ్మా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పుల్ల జగన్ బండారి శివ పొన్నం శ్రీనివాస్ పారిపెల్లి హరీష్ వేముల శివ ఉదయ్ కుమార్ తోట అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు...

**- భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి**




కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని తెలియజేస్తున్నామన్నారు ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టులతో భయపెట్టాలని చూడడం సిగ్గుచేటు అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అవినీతి అక్రమాలను ప్రజల ముందు కు తీసుకెళ్లి ప్రజల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు భారతీయ జనతా పార్టీ విస్మరించబోతున్నారు పోలీసులు తో ఉద్యమాలను ఆపాలని చూడడం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనం అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రామకృష్ణ కళాశాలలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు...



కోరుట్ల మార్చి 23 (వుదయం ప్రతినిధి) మేరా యువ భారత్ నెహ్రూ యువ కేంద్రం జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సాహితీ దివాస్ సందర్భంగా రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో వక్తలు భగత్ సింగ్ చేసిన పోరాటాన్ని కొనియాడారు స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో కలిసి స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం జగిత్యాల జిల్లా నిర్వహకులు భూమేష్ గణేష్ రామక్రిష్ణ డిగ్రీ కళాశాల డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్ వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తుపత్రాల గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



అలంపూర్ మార్చి 23 (వుదయం ప్రతినిధి): అలంపూర్ నియోజక వర్గం ఐజ మున్సిపాలిటీ చైర్మన్ సి.ఎమ్. సురేష్ ఆదేశానుసారం, 6వ వార్డు కౌన్సిలర్ మహేశ్వరి ఆధ్వర్యంలో నేడు తుపత్రాల గ్రామంలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించబడింది. 99 రోజుల ప్రణాళికలో బాగంగా గ్రామంలోని పురవీధుల్లో పేరుకుపోయిన ముళ్లపొదలను తొలగించి, డోజర్ సహాయంతో గుంతలను పూడ్చివేయడం జరిగింది. ప్రజలకు పారిశుధ్యం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ, గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సుంకన్న, కుమ్మరి సంటెన్న, కుర్వ శ్రీనివాసులు, వడ్డే వెంకటేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు



గద్వాల మార్చి 23 (వుదయం ప్రతినిధి): గద్వాల నియోజకవర్గంలోని కెటి దొడ్డి మండలం ప్రజల సౌకర్యార్థం స్థానిక తహసీల్దార్ కెటి దొడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, డిప్యూటీ తహసీల్దార్, ఎంఆర్ఓ కార్యాలయ సిబ్బంది, జీపీఓలు, మీ సేవా సిబ్బంది,

# జిల్లాలో మూడవరోజు ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు...

జగిత్యాల మార్చి 23 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 2026 లో భాగంగా తేదీ 23 3 2026 సోమవారం మూడవరోజు ఇంగ్లీష్ పేపర్ 68 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించగా మొత్తం 12689 మంది విద్యార్థులకు గాను 12677 మంది విద్యార్థులు హాజరయ్యారు 12 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు విద్యార్థుల హాజరు 99.91 శాతం నమోదయింది జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ రెండు పరీక్ష కేంద్రాలు జిల్లా అదన కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లతా 2 పరీక్షా కేంద్రాలు జిల్లా విద్యాశాఖ అధికారి ఆరు పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ పరీక్షల జిల్లా సహాయక పరిశీలన అధికారి 3 పరీక్షా కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 42 కేంద్రాలను సందర్శించారు జిల్లాలో మొత్తంగా సోమవారం ఇంగ్లీష్ పేపర్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించడమైనది.

## అసెంబ్లీ ముట్టడి పిలుపు.. ధర్మపురిలో బీజేపీ నేతల అరెస్ట్



**ధర్మపురి, వుదయం:**

రాష్ట్ర ప్రభుత్వంపై నిరసనలో భాగంగా అసెంబ్లీ ముట్టడికి భారతీయ జనతా పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు పిలుపు మేరకు కార్యక్రమాలు చేపట్టగా పోలీసులు ముందస్తుచర్యలకు దిగారు. అసెంబ్లీ ముట్టడిని అడ్డుకునేం దుకు ధర్మపురిలో బీజేపీ నాయకుల ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జరపు లవన్ కుమార్, సీనియర్ నాయకుడు బండారి లక్ష్మణ్, బీజేపీ యువ మోర్చా నాయకులు మండలోజు సూరజ్, పుదారి పవన్ కుమార్, సోషల్ మీడియా ఇన్‌చార్జి కసెట్టి హరీష్ తదితరులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీల అమలు, ప్రభుత్వ అవి నీతిపై నిరసనగా ఈ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీజేపీ నేతలు తెలిపారు. పోలీసుల చర్యలపై పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉధృతమయ్యాయి.

## కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి..జిల్లా కలెక్టర్

**జగిత్యాల, వుదయం**



కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ కలిసి వివిధ శాఖల అధికారులతో శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి 3వ తేదీ వరకు కొండగట్టు లో నిర్వహించనున్న ఉత్సవాలకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

**త్రాగు నీరు చలివేంద్రాలకు ప్రాధాన్యత**

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని భక్తులు ప్రయాణించే మార్గాల వెంట చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

**పార్కింగ్, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు**

వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం 7 వాహన పార్కింగ్ సౌకర్యాలు కల్పిస్తూ నీడ త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు రాత్రి వేళల్లో సరిపడ లైటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**దీక్ష భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు**

కాలి నడకన వచ్చే దీక్ష భక్తులకు ఉపశమనం కలిగించే ఏర్పాట్లు చేయాలని మాల ధారణ తీసివేత కేశ ఖండన కోనేరు ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కేశ ఖండన కేంద్రాలు షవర్లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

**సీసీ కెమెరాలు, వైద్య సేవలు**

భద్రత కోసం 64 సీసీ కెమెరాలను ఏర్పాట్లు అత్యవసర వైద్య సేవల కోసం మెడికల్ క్యాంపులు అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.

**పారిశుద్ధ్యం, అగ్నిమాపక చర్యలు**

ఉత్సవాల సమయంలో పరిశుభ్రతను కాపాడేందుకు అవసరం మేరకు పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని తెలిపారు. కోనేరు.లోని నీటిని శుభ్రపరచాలని ఆదేశించారు అత్యవసర పరిస్థితుల కోసం అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.

**భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు**

రాత్రివేళల్లో నడిచి వచ్చే భక్తులకు రేడియం స్టిక్కర్లు పంపిణీ చేయాలని పోలీస్ కంట్రోల్ రూమ్ మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**పరిపాలనా బాధ్యతలు**

పారిశుధ్య పనులను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారని కార్యక్రమాల సమన్వయ బాధ్యతలను జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి చూడాలని భక్తులకు ప్రసాదం అందించేందుకు తగిన సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ ఆర్డీవో పి మధుసూధన్ ఆలయ ఈఓ అంజనా రెడ్డి వివిధ స్థాయిల జిల్లా అధికారులు తహశీల్దార్లు ఎంపీడీవో లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి వాస్తవ్యురాలు సునీతకు ఉగాది పురస్కారం



**ధర్మపురి, వుదయం:**

ధర్మపురి పట్టణానికి చెందిన గజెల్లి సునీత ప్రతిష్టాత్మకమైన ఉగాది పురస్కారం అందు కున్నారు.విద్యారంగంలో ఆమె అందిస్తున్న విశేష సేవలను గుర్తి స్తూ చేనేత ఐక్య వేదిక, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంయుక్తంగా ఈ అవార్డును ప్రదానం చేశాయి.హైదరాబాద్ లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ప్రముఖ సినీ నటుడు బాబు మోహన్, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు.వారి చేతుల మీదుగా సునీత ఈ పురస్కారాన్ని స్వీకరించారు.విద్యారంగంలో ధర్మపురి పేరు నిలబెట్టిన సునీతను మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్, మండల విద్యాధికారి సీతాలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు. ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు.

## సాయిబాబా సేవా సత్సంగ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లకు ఘన సన్మానం



**కరీంనగర్, వుదయం;**

కరీంనగర్ లోని సాయిబాబా సేవా సత్సంగ్ ఆధ్వర్యంలో సోమవారం 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ , 62 వ డివిజన్ కార్పొరేటర్ పెద్దపెల్లి శ్రీలేఖ జితేందర్, డివిజన్ కార్పొరేటర్ దేశ శిల్ప వేదంలను ఘనంగా సన్మానించారు. సాయిబాబా సేవా సత్సంగ్ బాధ్యులు మాట్లాడుతూ సన్మాన గ్రహీత కార్పొరేటర్ లకు డివిజన్ సమస్యల పట్ల అవగాహన ఉందని, వారి ఆధ్వర్యంలో డివిజన్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు ఏర్పాటు, నిర్వహణ సక్రమంగా జరిగేటట్లు చూడాలన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కార్పొరేటర్లు తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు ఆకారపు భాస్కర్ రెడ్డి, అన్నాది అజిత్ రావు, రాజేందర్ రావు, సదానందం, ఉప్పుల అంజనీ ప్రసాద్, జక్కుల ప్రకాష్, నరోత్తం రెడ్డి, గాడగొని రమేష్ గౌడ్, బండారి శ్రీనివాస్, కొంగల రాజిరెడ్డి, నర్సింహా రెడ్డి, గాయత్రి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## కునారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బి) భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, వుదయం**



కూనరం రైల్వే ఓవర్ బ్రిడ్జి పెండింగ్ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసి సంబంధిత శాఖకు బదలాయించామని, అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనుల కోసం సంబంధిత షాపు లను త్వరగా ఖాళీ చేసేలా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఆర్.ఓ.బి పూర్తయ్యే లోపు అప్రోచ్ రోడ్డున కూడా పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ బి.గంగయ్య, ఈఈ ఆర్&బీ భావ్ సింగ్, తహసిల్దార్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రేవెల్లి ఓదెలు నియామకం



**రామకృష్ణాపూర్, వుదయం**

ఎరుకల జాతి చైతన్యం కోసం, ఎరుకల ప్రజా సమితి ,ఎరుకల మహిళా సమితి బలోపేతం కోసం,జాతి ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా రేవెల్లి ఓదెలు అన్నారు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రేవెల్లి ఓదెలు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కేంసారం తిరుపతి నియామక పత్రాన్ని ఓదెలుకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుష్ప, సహాయ కార్యదర్శి కుమారస్వామి, నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు సాయిలు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నగేష్ , కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పోశయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం..

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి




**కరీంనగర్, వుదయం;**

దేశ దాస్య విముక్తి కోసం చిరుప్రాయంలోనే ఉరి కొయ్యలను ముద్దాడిన సాహిబ్ భగత్ సింగ్ స్ఫూర్తితో జిల్లాలో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గీత భవన్ చౌరస్తాలో భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో అతి చిన్న వయసులో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఈ దేశం నుండి వెళ్లిపోవాలని ఉద్యమించిన గొప్ప విప్లవ వీర కిశోరమన్నారు. 1931 మార్చి 23న భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవులను ఉరి తీసిన రోజు అని గుర్తు చేశారు. వారి ప్రాణ అర్పణతో దేశ ప్రజలు యావత్తు ఉత్తేజితులై స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడారని గుర్తు చేశారు. స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం ఆనాడే నినదించిన గొప్ప ప్రజ్ఞాశీలి భగత్ సింగ్ అని కొనియాడారు. సంపూర్ణ స్వాతంత్రం కోసం, దోపిడీ లేని, ఆర్థిక అసమానతులు లేని నవ సమాజంకోసం కృషి చేశారన్నారు. ఇంకిలాబ్ జిందాబాద్ నినాదంతో యువతను పోరాటాల వైపు మళ్ళించారన్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గొంతెత్తిన దార్శనికుడు భగత్ సింగ్ అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోరుకునేవారు దేశవ్యాప్తంగా భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవుల వర్ధంతి జరుపుకుంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వంభగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. వారి వర్ధంతిలు, జయంతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో ఆర్థిక అసమానతలు పెంచి పోషిస్తుందన్నారు. దేశభక్తి ముసుగులో కులాల మధ్య మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు.నాడు దేశం కోసం అనేకమంది ప్రాణాలర్పిస్తే నేటి బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు దేశ సంపదను అప్పగిస్తుందన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో దోపిడీ లేని, అసమానతలు లేని నవ సమాజం కోసం ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడి కందుల సత్యం, జి బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు డి నరేష్ పటేల్, నాయకులు వడ్ల రాజు, తిప్పారపు సురేష్, గజ్జల శ్రీకాంత్, కవంపల్లి అజయ్, గాజుల కనకరాజు, కండె రాజు, అరవింద్, ప్రకాష్, విజయ్, నవీన్, అజయ్, ఆకాష్, రాకేష్ రాకేష్, సందేశ్, నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఫ్లెక్సీలు చింపివేత



**రామకృష్ణాపూర్/వుదయం**

క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లోని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు ఏరియాలలో బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని అందులో భాగంగానే చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఫోటోలతో ఉన్న ఫ్లెక్సీని 22వ వార్డు చెక్ పోస్ట్ (జయశంకర్ చౌరస్తా) సమీపంలో ఏర్పాటు చేయగా గుర్తు తెలియని వ్యక్తులు పల్సర్ బైక్ పై వచ్చి చింపినట్లు సిసి ఫుటేజ్ లలో తెలిసిందని, అట్టి వ్యక్తులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ హెచ్ ఓ కు ఫిర్యాదు అందజేశామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు తెలియజేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ కౌన్సిలర్ రేవెల్లి ఓదెలు, అరుణ్ రిషి, దేవి సాయి కృష్ణ, కరుణాకర్, సాయి కృష్ణ, ఖలీమ్, మని కుమార్, శ్రీకాంత్ లు ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన ఇద్దరికి జరిమానా, సామాజిక సేవ శిక్ష

**కరీంనగర్, వుదయం;**




కరీంనగర్ పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడి, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడి పోలీసులకు పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు కోర్టు వినూత్న శిక్ష ఖరారు చేసింది. నిబంధనల అతిక్రమణకు గానూ విధించిన జరిమానా చెల్లించడంలో విఫలమైనందుకు, సదరు వ్యక్తుల ఇద్దరికీ, ఒకరికి 03 రోజుల సామాజిక సేవ, మరొకరికి 06 రోజుల పాటు పోలీసుల పర్యవేక్షణలో సామాజిక సేవ చేయాలని కోర్టు ఆదేశించింది. రాజస్థాన్ కు చెందిన, కరీంనగర్ లో నివాసముంటూ, హోటల్ లో పనిచేస్తున్న చెందిన తేజ్ సింగ్ 35 ను, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఘటనలో సోమవారం కరీంనగర్ రెండవ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్, డాక్టర్ ఈదుల లక్ష్మీ విచారించారు. విచారణ అనంతరం నిందితుడికి రూ.2,000/– జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. అయితే, నిందితుడు జరిమానా మొత్తాన్ని చెల్లించలేక పోయాడు. దీంతో కోర్టు ఆదేశాల మేరకు, నిందితుడు మార్చి 23 నుండి మార్చి 27 వరకు (3 రోజుల పాటు) మరియు తిమ్మాపూర్ కు చెందిన బోనాల సాయికృష్ణను కూడా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఘటనలో విచారించి 5000 జరిమానాతో పాటు, 06 రోజుల పాటు కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సామాజిక సేవ చేయాల్సి ఉంటుంది. సంబంధిత పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఈ శిక్షను అనుభవించేందుకు నిందితలు అంగీకరించి హాజరయ్యారు.

పోలీస్ కమీషనర్ హెచ్చరిక "ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరి భద్రత కోసమే రూపొందించబడ్డాయి. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, జరిమానాలు లేదా కోర్టు ద్వారా ఇటువంటి కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుం దని" కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఈ సందర్భంగా ప్రజలను హెచ్చరించారు.

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి:కలెక్టర్



**నిజామాబాద్, వుదయం:**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 140 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో తాజా పరిస్థితిపై మంత్రి జూపల్లి సమీక్ష

**హైదరాబాద్, వుదయం**




బాసర ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ)లో నెలకొన్న పరిస్థితులు, విద్యార్థుల నిరసనలు, తదనంతరం సెలవులు ప్రకటించడం, తదితర అంశాలపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం హైదరాబాద్ లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. క్యాంపస్‌లో ప్రస్తుత స్థితిగతులను, విద్యార్థుల ఆందోళనల వెనుక ఉన్న కారణాలను బాసర ట్రిపుల్ ఐటీ వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్ మంత్రికి వివరించారు. క్యాంపస్ లో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో శాంతిభద్రతల దృష్ట్యా, ముందస్తు జాగ్రత్తగా సెలవులు ప్రకటించాల్సి వచ్చిందని వీసీగోవర్ధన్ మంత్రికి తెలిపారు. విద్యార్థుల ప్రధాన డిమాం డ్లు, సెలవుల ప్రకటనకు దారితీసిన పరిణామాలను ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడు తూ.. విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని, కేవలం ఆవేశంతో ఆందోళనలు చేస్తూ తమ ఉజ్వల భవిష్యత్తును అంధ కారం చేసుకోవద్దని హితవు పలికారు. సమస్యలు ఏవైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. క్యాంపస్‌లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాల మెరుగుదలవిషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన అధికారులకు తేల్చి చెప్పారు. త్వరలోనే క్యాంపస్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు, వారి తల్లి దండ్రులకు భరోసా కల్పించాలని వీసీని మంత్రి ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత ట్రిపుల్ ఐటిని సందర్శించి, విద్యార్థులతో చర్చిస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

## జిల్లా కలెక్టర్కి భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం



ఈ సందర్భంగా సిపిఐ వాంకిడి మండల సహాయ కార్యదర్శి కోదురుపాక మహేష్ మాట్లాడుతూ వాంకిడి మండల కేంద్రం గుండా వెళ్లిన నాలుగు వరుసల జాతీయ రహదారి (NH) పక్కన డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఈ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి,దీనివల్ల వాంకిడి మండల ప్రజలు ఈ క్రింది సమస్యలను ఎదుర్కొంటున్నారనీ తెలిపారు.నీటి నిల్వ: వర్షం పడినప్పుడు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక నీరు రోడ్లపై నిలిచిపోతోంది, దీనివల్ల ప్రయాణికులకు మరియు పాద చారుల కు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. అపరిశుభ్రత: నిలిచిపోయిన నీటి వల్ల దోమలు ప్రబలి, స్థానికులు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది.ప్రమాదాలు: అసంపూర్తిగా ఉన్న కాలువల వల్ల రాత్రి సమయాల్లో వాహనదారులు,ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారనీ. కావున, ప్రజల సౌకర్యార్థం మరియు ఆరోగ్య దృష్ట్యా స్పందించి, నిలిచిపోయిన డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయవలసిందిగా భారత కమ్యూనిస్ట్ పార్టీ వాంకిడి మండల సమితిగా కోరారు.

## సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, వుదయం**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఈనెల 27వ తేదీన సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అధికారులందరూ పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఇల్లందకుంట తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. రూట్ మ్యాప్ ను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తాగునీటి వసతి, క్యూ లైన్లు, మొబైల్ టాయిలెట్లు, ట్రాఫిక్ క్లియరెన్స్, టెంట్ల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పార్కింగ్ ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూసి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులు రోడ్లను చదును చేయాలని గుంతలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, విద్యుత్, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కళ్యాణ మహోత్సవాన్ని కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించాలని సూచించారు. రహదారులను పరిశుభ్రంగా ఉంచి, అవసరమైన చోట విద్యుత్ దీపాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రముఖులకు ప్రత్యేక ప్రోటోకాల్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.కలెక్టర్ స్వయంగా కళ్యాణం జరిగే ప్రదేశాన్ని సందర్శించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆలయాన్ని దర్శించి పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డీఎస్పీ మాధవికి ఆదేశాలు జారీ చేశారు. మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులు ఉక్కపోతకు గురి కాకుండా ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని, తాగునీటి కోసం పెద్ద సంఖ్యలో ట్యాంకర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. నాలుగు నుండి ఐదు అంబులెన్సులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి, సిబ్బందిని పెద్ద సంఖ్యలో నియమించాలని, పార్కింగ్ స్థలాల్లో వాహనాలను సక్రమంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆలయంలో భక్తులు ప్రశాంతంగా స్వామి వారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అదేవిధంగా సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని వేలాది మంది భక్తులు తిలకించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జమ్మికుంట చౌరస్తాలో ప్రజలు భక్తులు ఇబ్బందులు పడకుండా రోడ్డుపై గుంతలు పూడ్చి చదును చేయాలని కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, డిఎస్పి మాధవి, కమిషనర్ ఆయాజ్, ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి, తహసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వర రావు తోపాటు అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అంబాల చంద్రమౌళి పరామర్శ





**భూపాలపల్లి, మార్చి 23 (వుదయం ప్రతినిధి) :**

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి లోని పలువురు మృతుల కుటుంబాలను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అంబాల చంద్రమౌళి మాదిగ పరామర్శించారు.సోమవారం జిల్లా బృందంతో కలిసి ఆయన 10వ వార్డులోని సీనియర్ రిపోర్టర్ బాలగోని రమేష్ గౌడ్ మాతృమూర్తి సరోజనమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 15వ వార్డుకు చెందిన ఇస్నపు రాజయ్య సతీమణి సారమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా సదరు కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ పరామర్శలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్, నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్, యువసేన జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి, నేర్పటి అశోక్, మంద కిరణ్, టౌన్ ప్రెసిడెంట్ దోర్నాల అబ్బాస్, ఎంఎస్పి టౌన్ ప్రధాన కార్యదర్శి మంచినీళ్ళ వైకుంఠం, ఒంటెరి రాజేష్, యువసేన మండల అధ్యక్షులు అల్లూరి చందు, ఒంటెరి సమ్మయ్య, బోడికల సమ్మయ్య పాల్గొన్నారు.

# వరంగల్‌కు కొత్త ఐటీఐలు ఏవి?

**లోక్‌సభలో ఎంపీ కడియం కావ్య నిలదీత**

**హనుమకొండ, మార్చి 23 (వుదయం ప్రతినిధి) :**



తెలంగాణలోని పారిశ్రామిక శిక్షణ సంస్థల (ITI) ఆధునీకరణ, కొత్త సంస్థల ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. సోమవారం పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా వరంగల్ నియోజకవర్గంలో నైపుణ్యాభివృద్ధి అవకాశాలు, ఐటీఐల స్థితిగతులపై ఆమె కేంద్రాన్ని నిలదీశారు.
మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT), రిన్యూవబుల్ ఎనర్జీ, 3డీ ప్రింటింగ్ వంటి ఆధునిక కోర్సులను వరంగల్ ఐటీఐలలో ఎందుకు ప్రవేశపెట్టడం లేదని ప్రశ్నించారు.
నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి స్పందిస్తూ.. తెలంగాణలో 301 ఐటీఐలు ఉండగా, అందులో వరంగల్‌లో 30 సంస్థలు ఉన్నాయని తెలిపారు. గత మూడేళ్లలో వరంగల్‌లో 11,754 మంది శిక్షణ పొందారని వివరించారు.కొత్త సంస్థల నిరాకరణ: అయితే, రాష్ట్రంలో కొత్త ఐటీఐలు లేదా ఎన్ఎస్‌టీఐల (NSTI) స్థాపనపై ప్రస్తుతం ఎలాంటి ప్రతిపాదనలు లేవని కేంద్రం స్పష్టం చేసింది.
కేంద్ర ప్రభుత్వం సమాధానంపై ఎంపీ కడియం కావ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. వరంగల్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరానికి కొత్త శిక్షణ సంస్థలు ఇవ్వడంలో కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. "పీఎంసేతు పథకం ద్వారా అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో కొత్త సంస్థల ఏర్పాటుపై స్పష్టత లేదు.
యువతకు ఉపాధి పెరగాలంటే అత్యాధునిక సాంకేతికతతో కూడిన శిక్షణ కేంద్రాలు వరంగల్‌కు అత్యవసరం" అని ఆమె పేర్కొన్నారు.తక్షణమే వరంగల్ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా ప్లేస్‌మెంట్లు, ట్రైనర్ల నైపుణ్యాభివృద్ధిపై కేంద్రం చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లలో ఆలస్యం అస్సలు సహించేది లేదు



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి మార్చి 23 (వుదయం జిల్లా ప్రతినిధి):**

కాళేశ్వరంలో మే 21 నుండి జూన్ 1వ తేది వరకు జరగనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి అంత్య పుష్కరాల పనులపై రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, ఇరిగేషన్, పీఆర్, మిషన్ భగీరథ, ఆర్ అండ్ బి, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణకు సంబంధించిన అన్ని పనులు నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల నిర్వహించిన సమావేశంలో అధికారులే ఎప్పటి వరకు పనులు పూర్తి చేస్తారో డెడ్‌లైన్ ఇచ్చారని, అట్టి డెడ్ లైన్ ప్రకారం జాప్యం లేకుండా కచ్చితంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనులలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.ప్రత్యేకంగా మహాదేవపూర్ వద్ద ఆర్చ్ నిర్మాణ పనులు పురోగతిపై దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులు ఇచ్చిన సమాధానంపై ఏప్రిల్ 30వ తేదీ లోపు పూర్తి చేయాలని, ఏం చేస్తారో నాకు సంబంధం లేదు, ఇచ్చిన టైమ్‌లైన్ ప్రకారం పనులు పూర్తి కావాలని ఆయన స్పష్టం చేశారు.పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, రహదారులు, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని గుర్తించిన పార్కింగ్ స్థలాలలో ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, వైద్య, ఇరిగేషన్, దేవాదాయ, విద్యుత్తు, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్లకు భూమి పూజలు



**ఖానాపురం, మార్చి 23 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని వేపచెట్టుతండా, బండమీది మామిడితండా గ్రామపంచాయతీ పరిధిలోని జాతీయ ఉపాధి హామీ నిధులతో మంజూరైన సిసి రోడ్లకు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్ మోహన్ రెడ్డి లు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసినట్లు ఇరు గ్రామాల సర్పంచులు మూడు దేవేందర్, బోడ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకంలో వేపచెట్టుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని 15 లక్షల రూపాయలు, బండమీద మామిడి తండ గ్రామపంచాయతీ
పరిధిలోని ఐదు లక్షల రూపాయల విలువగల సిసి రోడ్లకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మూడు పుల్ సింగ్, ఉప సర్పంచ్ గుగులోతు మమతరాజు, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు ఆదిలక్ష్మిపవన్, మూడు రమేష్, బాదావత్ గని, భూక్య విజయ, నాయకులు గ్రామస్తులు బానోత్ రవి, సురేష్, భీమా, లచ్చు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో మహిళా సంక్షేమానికి మొండిచేయి



**నిధుల కేటాయింపులో తీవ్ర నిర్లక్ష్యం**

**అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆగ్రహం**

**నల్లబెల్లి, మార్చి 23(వుదయం):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త సుధ విమర్శించారు. సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఐద్వా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు.రాష్ట్ర జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు బడ్జెట్‌లో కేటాయించిన వాటా అత్యల్పంగా ఉండటం అన్యాయమని ఆమె పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే మహిళా, శిశు సంక్షేమ శాఖకు నిధుల పెంపు నామమాత్రంగానే ఉందన్నారు. మహిళల రక్షణకు కీలకమైన షీ టీమ్స్ బలోపేతంపై స్పష్టత లేదని, పథకాల అమలుకు సరైన ప్రణాళికలు రూపొందించలేదని ఆందోళన వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల వేతనాల పెంపుపై బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావన లేకపోవడం వారి పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని సుధ ధ్వజమెత్తారు.
మహిళా కార్మికుల సమస్యలను ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు. బడ్జెట్‌లో మహిళా రంగానికి ప్రాధాన్యం కల్పించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం నాయకురాళ్లు జమున, యామిని, కోమల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి



ఘనంగా షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి.
రాయపర్తి వుదయం ప్రతినిధి:దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిజానికి, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువతతో పాటు, ప్రజలందరూ ఉద్యమించాలని అఖిల భారత ప్రగతిశీల ఐక్య రైతు సంఘం (ఏ.ఐ.యు.కె.ఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు.సోమవారం రాయపర్తి మండల కేంద్రంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ఆధ్వర్యంలో భారత జాతీయోద్యమ వీరులు కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ నాడు బ్రిటిష్ సామ్రాజవాదులకు వ్యతిరేకంగా పోరాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబాన్ని సైతం లెక్కచేయకుండా ప్రాణాలర్పించిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తి దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని గుర్తు చేశారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం భగత్ సింగ్ ఇతర జాతీయోద్యమ వీరుల ఆకాంక్షలకు విరుద్ధంగా
దేశ లౌకిక వ్యవస్థకు, పౌరుల ప్రజాస్వామిక హక్కులకు ప్రమాదకరంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకొని, ఆ దేశ సరుకుల దిగుమతులపై సుంకాలను పూర్తిగా ఎత్తివేసి దేశ రైతాంగాన్ని నిలువునా ముంచే కుట్రలకు పాల్పడుతున్నదన్నారు.ఎన్ ఫైల్ చీకటి బాగోతం నుండి బయట పడడానికి అమెరికా విధించే అడ్డమైన ఆంక్షలన్నింటికీ ప్రధాని నరేంద్ర మోడీ గంగిరెద్దుల తల ఊపుతూ దేశ సార్వభౌమాధికారాన్ని ట్రంప్ ప్రభుత్వానికి తాకట్టు పెడుతున్నదని మండిపడ్డారు. ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా కొనసాగిస్తున్న దుర్మార్గ పూరిత యుద్ధోన్మాదా హింసత్మక చర్యలను ప్రజలందరూ ఖండించాలని కోరారు. ప్రపంచ దేశాలపై అమెరికా కొనసాగిస్తున్న సామ్రాజ్యవాద యుద్ధోన్మాద దుశ్చర్యలను నిరసించాలని పిలుపునిచ్చారు.దేశంలోని విద్యార్థి, యువత భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట పూర్తితో ఉద్యమించి, వారు కలలుగన్న కుల, మత, అసమానతలు లేని సంపూర్ణ సమానత్వ సమాజాన్ని స్థాపించుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పి.డి.ఎస్.యు. మాజీ అధ్యక్షులు భూక్య దర్గయ్య, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ నాయకులు చిర్ర ఎల్లన్న , గ్యార యాకయ్య, రవి, బాలు, బీకు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తండాల అభి వృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం



**చెన్నారావుపేట మార్చి 23 ( వుదయం న్యూస్ ప్రతినిధి)**

తండాల అబి వృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని కాంగ్రెస్ మండల కార్యదర్శి భూక్య మోహన్ నాయక్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య నర్సు నాయక్ లు అన్నారు.చెన్నరావుపేట మండలం బోడ మాణిక్యం తండాలో ఈ రోజు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈ జిఎస్ నిధులు 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు..ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య నర్సు నాయక్ కొబ్బరికాయ కొట్టి పనులని ప్రారంభించారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్య మోహన్ నాయక్ మాట్లాడుతూ
గ్రామ అభి వృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని సీసీ రోడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే దొంతి సహకారంతో చేపడుతమని తండాల అబి వృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం లో గ్రామాల అబివృద్ధి కుంటు పడిందని ప్రజా పాలనలో తండా లు గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య నర్సు నాయక్ అన్నారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు భూక్య ఉమ మోహన్ నాయక్ మైబు సింగ్ పాల్ లావణ్య హనుమ కనకమల్లు ఉప సర్పంచ్ సునీత వీరన్న నాయకులు గ్రామం ఉపాధ్యక్షులు భూక్య సుమన్ చెన్నారావుపేట మండల నాయకులు సిహెచ్ నరసింహ నాయక్ వార్డ్ సభ్యులు సిహెచ్ రాజు బోడ మంగ సుమన్ మాజీ వార్డు నెంబర్ సుగుణ మోహన్ నాయక్ కంది గట్ల అనిల్ కన్నం సంజీవ సిహెచ్ నరసింహా నాయక్ బోడ శ్రీను సిహెచ్ బాల సిహెచ్ కీమా భూక్య శీను రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మండల పంచాయతీ అధికారిగా వీరస్వామి



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 23(వుదయం జిల్లా ప్రతినిధి)**

కాటారం మండల పంచాయతీ అధికారిగా పనిచేయుచున్న వీరస్వామి కు మహాదేవపూర్ మండల పంచాయితీ అధికారిగా జిల్లా స్తాయి
అధికారులు అదనపు బాధ్యతలు అప్పగించడంతో సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులలో చేరడం జరిగింది. ఎంపీడీవో రవీంద్రనాథ్ మరియు మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు ఇంతకుముందు మండల పంచాయతీ అధికారిగా పని చేసిన భవాని గ్రూప్ 3 అధికారిగా ఉద్యోగం రావడంతో రాజీనామా చేయడంతో ఆ స్థానంలో కాటారం ఎంపీఓ అదనపు బాధ్యతలు స్వీకరించారు, కార్యక్రమంలో కార్యదర్శులు సమ్మయ్య, కల్పన, సృజన్, మంజూర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు

## సామాజిక ఆర్థిక సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి



**ఏటూరునాగారం, మార్చి 23 (వుదయం ప్రతినిధి) :**

మండలంలోని శంకరాజుపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే (SocioEconomic Survey) కార్యక్రమాన్ని ములుగు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎం. ప్రకాష్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆదాయం, విద్య, వృత్తి, నివాస జీవన ప్రమాణాల వివరాలను అత్యంత ఖచ్చితత్వంతో సేకరించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పనకు, అర్హులైన పేదలకు న్యాయం చేకూర్చడానికి ఈ గణాంకాలు అత్యంత కీలకమని, సర్వే ప్రక్రియలో ఎక్కడా తప్పులు దొర్లకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిగతులను అంచనా వేయడం. క్షేత్రస్థాయిలో సర్వే తీరును జిల్లా ప్రణాళికాధికారి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గణాంక అధికారులు భూక్యలాల్ నాయక్, ఎం. రమేష్‌బాబు, డిప్యూటీ గణాంక అధికారి (DySO) యు. లక్ష్మీనారాయణ, ఎం.పి. ఎస్.ఓ (MPSO)లు వంశీ, నాగరాజు, తిరుపతి, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## అమర వీరుల ఆశయ సాధనే లక్ష్యం




**ఘనంగా భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి**

**నివాళులర్పించిన సిపిఐ శ్రేణులు**

**నల్లబెల్లి, మార్చి 23(వుదయం):**

దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరుల ఆశయాలను కొనసాగించడమే వారికిచ్చే నిజమైన నివాళి అని సిపిఐ నయకుడు చింతకింది కుమారస్వామి పేర్కొన్నారు. సోమవారం నల్లబెల్లిలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రాణాలకు తెగించి పోరాడిన అమర వీరుల ఆశయాలకు నేటి పాలకులు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. పరోక్ష సామ్రాజ్యవాదం పేరుతో దేశ వనరులను కార్పొరేట్లకు దోచిపెడుతూ ప్రజలపై అణచివేతకు
పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ రక్షణ, సామాజిక న్యాయం కోసం యువత ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.ప్రజా వనరులు ప్రజలకే దక్కేలా పోరాటాలను బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమర వీరుల స్మరణలో నినాదాలు చేశారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన వ్యవసాయ



**నల్లబెల్లి, మార్చి 23(వుదయం):**

మండలంలోని ముచ్చింపుల రెవెన్యూ శివారులో సాగు చేసిన మొక్కజొన్న పంట ఆశించిన స్థాయిలో ఎదుగుదల లేకపోవడంపై సోమవారం వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టింది. స్థానిక రైతు అడ్డ రాజ ఎల్లయ్య తన పంట ఎదగడం లేదని జిల్లా వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయడంతో, వారి ఆదేశాల మేరకు ఈ తనిఖీ నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త విజయ్ భాస్కర్, శాస్త్రవేత్తలు ఓం ప్రకాష్, ప్రశాంత్ లు బాధిత రైతు పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మొక్కల ఎదుగుదల లోపానికి గల కారణాలను విశ్లేషించారు రైతు ఉపయోగించిన విత్తనాల రకం, విత్తిన సమయం, సాగులో పాటించిన ఎరువుల యాజమాన్యం నీటి పారుదల పద్ధతుల గురించి వివరాలను సేకరించారు. పంట పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ. సేకరించిన సమాచారం ఆధారంగా సమగ్ర విచారణ జరిపి,
పంట ఎదుగుదల లోపానికి గల అసలు కారణాలను వివరిస్తూ ఉన్నతాధికారులకు త్వరలోనే నివేదిక అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రజిత బన్న, సాంకేతిక వ్యవసాయ అధికారి చిలువేరు దయాకర్, ఏఈఓలు శివకుమార్, శ్రీకాంత్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఎం పి డి ఓ కి వినతి పత్రం అందించిన 2019 సర్పంచులు



**నెక్కొండ మార్చ్ 23, వుదయం ప్రతినిధి:**

2019 24 నాటి సర్పంచ్ ల డెవలప్మెంట్ కు సంబంధించిన బిల్లలు ఇప్పటివరకు చెల్లించకపోవడంపై అసహనాన్ని వ్యక్తం చేస్తూ ఎంపీడీవోకి వినతిపత్రాన్ని అందించారు. అహర్నిశలు కష్టపడి గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి చేసి అప్పులపాలైనమని చేసిన పనుల బిల్లులు ఇప్పటివరకు రాక నాన ఇబ్బందులు పడుతున్నమన్నారు. మొన్నటికీ మొన్న 2023 24 సంవత్సరం సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డబ్బులు ఎస్టివోలో జమ అయినప్పటికీ మాజీ సర్పంచ్ ల బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఇంచార్జీ ఎంపీడీవో దయాకర్ కి మాజీ సర్పంచ్ల ఫోరం నుండి
మాజీ సర్పంచులు మాదాసు రవి, బోంపెల్లి రాజేశ్వరరావు, స్వరూప, రవి, మాలోతు పూర్ణ, శ్రీలత ప్రసాద్, సురేందర్, ప్రభాకర్, కుమార్, మోహన్ రావు, వెంకన్న, అరవింద్, బాలాజీ వినతిపత్రం సమర్పించారు. మాజీ సర్పంచ్ లకు మద్దతుగా నెక్కొండ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య బిఆర్ ఎస్ పార్టీ నాయకులు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు కారంగుల సురేష్ తదితరులు మద్దతును ప్రకటించారు.

## భాజపా నాయకుల ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం




**ప్రభుత్వ తీరుపై మండల అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ ధ్వజం**

**అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అడ్డుకోవడంపై నిరసన**

**నల్లబెల్లి, మార్చి 23(వుదయం):**

ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న భారతీయ జనతా పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ మండిపడ్డారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, నల్లబెల్లి మండలంలోని పలువురు భాజపా నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్రంలో రెండేళ్ల కాంగ్రెస్ పాలన వంచన, దగాకు నిలువుటద్దంగా మారిందని విమర్శించారు. ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 420 వాగ్దానాల్లో ఒక్కటి కూడా క్షేత్రస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. 100 రోజుల్లో స్వర్గం చూపిస్తామని చెప్పి, ప్రజలకు అరాచక పాలనను రుచి చూపిస్తున్నారని ధ్వజమెత్తారు. రైతులకు ఇచ్చిన హామీలు భారమయ్యాయని, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజా సమస్యలపై భాజపా పోరాటం ఆగదని స్పష్టం చేశారు.
పోలీసుల ముందస్తు అరెస్టుల్లో రంగాపురం సర్పంచ్ మాధురి రాజు, రుద్రగూడెం ఉపసర్పంచ్ నాగరాజు సహా నాయకులు వల్లే పర్వాతలు, మురికి మనోహర్, పెరుమాండ్ల కోటి, తిమ్మాపురం శివ, కొండ్లె రమేష్, రాపర్తి అనిల్, ములుక రాజేష్, మార్తా నరేందర్ ఉన్నట్లు వినయ్‌గౌడ్ వెల్లడించారు.

# మహిళలు తయారు చేసిన వస్తువులను కొని వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి

**మినీ సరస్ మేళాను ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



మహబూబ్ నగర్ మార్చి 23( వుదయం ప్రతినిధి) మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం శిల్పారామంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గ్రామాభివృద్ధి సంస్థలు,నాబార్డ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మినీ సరస్ మేళాను సోమవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రారంభించారు. ఈ నెల 29 వరకు నిర్వహించనున్న మినీ సరస్ మేళా ను ప్రజలు పెద్దఎత్తున సందర్శించి, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన వస్తువులను కొని వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ ఎగ్జిబిషన్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన స్వయం సహాయక సంఘాల ద్వారా సుమారు 50 స్టాళ్లను ఏర్పాటు చేశారు. గ్రామీణ,పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వివిధ ఉత్పత్తులను ఈ స్టాళ్లలో ప్రదర్శించి విక్రయానికి ఉంచారు.ఎగ్జిబిషన్ ప్రారంభం అనంతరం కలెక్టర్ కొన్ని స్టాళ్లను సందర్శించి, స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. సభ్యులతో మాట్లాడి వారి అనుభవాలు, బ్యాంకుల ద్వారా పొందుతున్న రుణాలు, ఉత్పత్తుల తయారీ విధానం, మార్కెటింగ్ విధానాలు, ఆదాయం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో మినీ సరస్ ఎగ్జిబిషన్ ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, డి.ఆర్.డి.ఎ, నగర పాలక సంస్థ ఇతర ,శాఖల అధికారులను ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఉమ్మడి జిల్లాలోని నారాయణపేట, గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ ప్రాంతాల మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా స్టాళ్లు ఏర్పాటు చేసి, వారు తయారు చేసిన వస్తువులను ప్రదర్శించి విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ ప్రధాన ఉద్దేశం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ మరియు ప్రోత్సాహం కల్పించడమేనని పేర్కొన్నారు.ప్రజలు పెద్ద ఎత్తున ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా తోడ్పడాలని పిలుపునిచ్చారు. దీంతో వారు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. శిల్పారామం ఒక మంచి పర్యాటక స్థలం కావడంతో, ప్రజలు తమ కుటుంబ సభ్యులతో సాయంత్రం వేళల్లో ఎగ్జిబిషన్‌ను సందర్శించాలని సూచించారు. సాయంత్రం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి ఆనందంగా గడపవచ్చని తెలిపారు.ఈ మినీ సరస్ ఎగ్జిబిషన్‌లో స్వయం సహాయక సంఘాల స్టాళ్లతో పాటు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ క్యాంప్, బి.సి సంక్షేమ శాఖ, ఎస్‌బిఐ బ్యాంక్ స్టాళ్లు ఏర్పాటు చేసి, వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎస్.పి,డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ మల్లు నర్సింహా రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి.ఆర్.డి.ఓ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, నాబార్డ్ ఎ.జి.యం డి.ఈ. రవిశంకర్ , డి.డి.యం.షణ్ముఖ చారి,జిల్లా పరిశ్రమల కేంద్రం జి.ఎం. యాదయ్య, ఎల్.డి.యం. చంద్రశేఖర్, పాల్గొన్నారు.



## సమాజంలో సమానత్వాన్ని పెంచేది విద్య

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- తరగతి గదుల నిర్మాణానికి 20 లక్షల రూపాయల భారీ విరాళం

**పటాన్చెరు ( వుదయం):** విద్య అనేది మనిషి జీవితాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనమని.. సమాజ అభివృద్ధికి.. వ్యక్తిగత ఎదుగుదలలో విద్య కీలకపాత్ర పోషిస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీలో గల విద్యా భారతి పాఠశాలలో 20 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను సోమవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు జాతీయ విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ..శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అభివృద్ధిని పెంపొందించడంలో విద్యా భారతి సంస్థల కృషి అభినందనీయమన్నారు. ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలంటే.. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా విధానంలోనూ సంస్కరణలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా భారతి సంస్థ దక్షిణ క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి, భారతీ విద్యా సమితి అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, కార్యదర్శి రవి, టప్ప కుమార్, సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో ఎస్.ఆర్.జితేష్ కుమార్‌కు పీహెచ్‌డీ



**పటాన్చెరు ( వుదయం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విmద్యార్థి ఎస్.ఆర్.జితేష్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైఫనేటెడ్ విశ్లేషణాత్మక పద్ధతులు, క్యూబీడీ వినియోగించి కోలెసెవెలామ్ హెచ్‌సీఎల్, బిక్టెగ్రావిర్, ఎల్విటెగ్రావిర్, వోరికోనజోల్ లలో కొత్త మలినాల నిర్ధారణ, ధ్రువీకరణ' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కోటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ పరిశోధన వినూత్నమైన, తక్కువ ఖర్చుతో కూడిన, నియంత్రణలకు అనుగుణమైన విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు వెల్లడించారు. ఈ అధ్యయనం, ఉత్పరివర్తన ప్రమాదాలకు సంబంధించిన కీలకమైన భద్రతాపరమైన ఆందోళనలను పరిష్కరిస్తూ, ముఖ్యమైన ఫార్మాస్యూటికల్ మందులలోని నూతన, జన్యువిషపూరిత మలినాలను గుర్తించి, వాటి పరిమాణాన్ని నిర్ధారించడానికి HPLC-MS/MS, LC-MS, and GC-MS వంటి అధునాతన సాంకేతిక పద్ధతులతో పాటు, ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), రూపకల్పన ద్వారా నాణ్యత (క్యూబీడీ) సూత్రాలను ఉపయోగిస్తుందని వివరించారు. ఈ పరిశోధన, సంక్లిష్ట ఔషధ పదార్థాలలో మలినాల నిర్ధారణ కోసం పటిష్టమైన, ధ్రువీకరించిన పరిష్కారాలను అందిస్తూ, ఔషధ నాణ్యత, భద్రతకు గణనీయంగా దోహదపడుతుందన్నారు. డాక్టర్ జితేష్ కుమార్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు రేపే చివరి తేదీ

**సంగారెడ్డి వు దయం :** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాల కోసం దరఖాస్తు చేసుకునే వారికి కీలక సమాచారం. ఈ నెల 24వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తామని ఎస్సీ కార్పొరేషన్ ఏ డి రామాచారి తెలిపారు. అర్హులైన షెడ్యూల్డ్ కులాలకు చెందిన అభ్యర్థులు తప్పనిసరిగా గడువు లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల వారు అధికారిక వెబ్‌సైట్ అయిన www.tgobmms.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే దరఖాస్తు పత్రాలను డౌన్‌లోడ్ చేసి, సంబంధిత ఎంపీడీవో లేదా మున్సిపల్ కార్యాలయాల్లో సమర్పించాలని తెలిపారు. గడువు ముగిసిన తర్వాత దరఖాస్తులను పరిగణలోకి తీసుకోరని స్పష్టం చేశారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.



## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**సంగారెడ్డి వుదయం** సంగారెడ్డి పట్టణంలోని 37వ వార్డు వీరభద్ర నగర్ కాలనీలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీవాసులు కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళల పాత్ర, సమాజంలో వారి ప్రాధాన్యతపై విశేషంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత హాజరై, మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తున్నారని, వారి సాధికారత కోసం సమాజం మొత్తం కలిసి పనిచేయాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీలోని మహిళలు, యువతులు, పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వేడుకలకు మరింత ఉత్సాహం తీసుకొచ్చారు.

## రేపు పాలెంలో మెగా వైద్య శిబిరం

**పాలెం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక**



**నాగర్ కర్నూల్ మార్చి 23(వుదయం ప్రతినిధి)** ఈనెల 25న బుధవారము ఉదయం 9 గంటల నుంచి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్పెషలిస్ట్ వైద్యులచే ఉచితంగా మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పాలెం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక సోమవార నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ నిపుణులైన డాక్టర్లు గ్రామాలకు వచ్చి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు ప్రజలు నిపుణులైన వైద్యుల సలహాలు సూచనలు ; ట్రీట్మెంట్ తీసుకొని ఆరోగ్యకరమైన జీవితం గడపాలని తెలియజేశారు ఈ వైద్య శిబిరం నందు స్త్రీ వైద్య నిపుణులు చిన్న పిల్లల వైద్య నిపుణులు ఎముకలు /కీళ్ల వైద్య నిపుణులు దంత వైద్య నిపుణులు కంటి వైద్య నిపుణులు మరియు జనరల్ ఫిజీషియన్ మొదలగు డాక్టర్లు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాధారణ ఆస్పత్రి నుంచి వచ్చి ఇట్టి క్యాంపును నిర్వహిస్తున్నారు కాబట్టి బిజినపల్లి మండల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ప్రజా తీర్పుకు వ్యతిరేకంగా స్థానిక ఎమ్మెల్యే తీరు

**బీఆర్ఎస్ సర్పంచుల నిధులు కాంగ్రెస్ సర్పంచుల మళ్లింపు**



**వికారాబాద్ జిల్లా మార్చి 23, పరిగి నియోజక వర్గం (వుదయం ప్రతినిధి )** నేడు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గారి నివాసంలోబీఆర్ ఎస్పార్టీ సర్పంచులు పత్రిక విలేకరులతో సమావేశం నిర్వహించారు. బీఆర్ ఎస్ పార్టీకి చెందిన సర్పంచుల మీద స్థానిక ఎమ్మెల్యే వివక్షత చూపిస్తున్నారు అని తెలిపారు, కేంద్రం నుంచి వచ్చే NRGS నిధులను కూడా రాకుండా గ్రామాల అభివృద్ధికి అడ్డుగా స్థానిక ఎమ్మెల్యే నిలుస్తున్నారు అని, బీఆర్ ఎస్ పార్టీ సర్పంచులు తెలిపారు. పాల్గొన్న గ్రామ సర్పంచులు మందాకిని రంగాపూర్, కృష్ణయ్య తొండపల్లి,మాణిక్యం మిట్ట కోడూరు,రాములు మాదారం,యాదయ్య కుదంపూర్ కృష్ణ రాపోల్, రాజు చిట్యాల, మంజుల బసిరెడ్డిపల్లి, అంజమ్మ రుప్కన్పేట్. భ్రమరాంబ బర్కత్ పల్లి, స్రవంతి రాగాపూర్, మా గ్రామాల అభివృద్ధికి సహకరించకుంటేఎమ్మెల్యే నీ గ్రామాల్లోకి రానివ్వడం అని ,పెద్ద ఎత్తున్న ధర్నాకు దిగుతామని స్థానిక ఎమ్మెల్యే కి ఏచ్చరించిన బీఆర్ ఎస్పార్టీ సర్పంచులు.

## 2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించాలి

- ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్
- గోదావరి పరివాహక జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్




**జగిత్యాల మార్చి 23 (వుదయం ప్రతినిధి)** 2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలు విజయవంతంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జరగేలా సమగ్ర చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆదేశించారు సోమవారం గోదావరి పరివాహక జిల్లాల కలెక్టర్లతో గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన పనులపై హైదరాబాద్ నుండి దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తో కలిసి గోదావరి పరివాహక జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు గోదావరిలో పుణ్య స్నానాలు చేసేందుకు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆమె సూచించారు. ముఖ్యంగా ఘాట్‌ల అభివృద్ధి రహదారి సదుపాయాలు పార్కింగ్ ఏర్పాట్లు తాగునీరు పారిశుద్ధ్యం వైద్య సేవలు భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్నాన ఘాట్‌ల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని జనసమ్మర్థ నియంత్రణ కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు అదే విధంగా తాత్కాలిక వసతి గృహాలు మొబైల్ టాయిలెట్లు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు ఆయా జిల్లాల కలెక్టర్లు తమ పరిధిలోని ఏర్పాట్ల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పుష్కరాలను విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ పేర్కొన్నారు ప్రతిపాదనలు మేరకు ప్రాధాన్యత పనులకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు నిర్వహణకు ఇరిగేషన్ ఆర్ అండ్ బి పంచాయతి రాజ్ దేవాదాయ తదితర శాఖల ద్వారా చేపట్టనున్న పనులను వివరించారు ఘాట్లు మౌలిక సదుపాయాలు రోడ్లు అభివృద్ధి నూతన రోడ్లు నిర్మాణం వంటి చేపట్టనున్న పనులకు ఆయా శాఖల ద్వారా ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ ఆర్డీవో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



## సంగారెడ్డిలో న్యాయ సహాయ కేంద్రం ప్రారంభం

**సంగారెడ్డి వుదయం** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో న్యాయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో న్యాయ సహాయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని హెచ్ ఎమ్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆర్. ఈశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది జి. శేషగిరిరావు ప్రధాన ఉపన్యాసం చేస్తూ, న్యాయ సహాయ కేంద్రాన్ని సమర్థవంతంగా నడపాలంటే ప్రజల పట్ల అంకిత భావం అవసరమని తెలిపారు. హైకోర్టు న్యాయవాది పద్మారావు మాట్లాడుతూ, ప్రజల పరిస్థితులను అర్థం చేసుకొని కేసులను స్వీకరించడం ముఖ్యమని, ఇందుకు సమయం మరియు వ్యయాన్ని కేటాయించే తపన అవసరమని పేర్కొన్నారు. అడ్వకేట్ వి. ప్రభాకర్ మాట్లాడుతూ, సమయస్ఫూర్తితో న్యాయ సహాయ కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా R. ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ, న్యాయ సహాయ కేంద్రంతో పాటు ఎచ్ ఎమ్ ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రాన్ని కూడా ప్రారంభించినట్లు తెలిపారు. తన అనుభవాన్ని పంచుకుంటూ, ఈ కేంద్రం ద్వారా ప్రజలకు న్యాయం అందించేందుకు తన శక్తి మేరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు నాగేందర్, మధుమోహన్ రెడ్డి, విశ్రాంత ఉద్యోగ నాయకులు సంజీవరావు తదితరులు, వివిధ ప్రాంతాల కార్మికులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## 26న శ్రీ సీతారాముల కళ్యాణం



**నారాయణపేట టౌన్ మార్చి 23( వుదయం ప్రతినిధి)** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ లో గల శక్తి పీఠంలో ఈనెల 26న శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం ఏర్పాటు చేసినట్లు వ్యవస్థాపకులు డాక్టర్ స్వామి శాంతానంద పురోహిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న గురువారం సాయంత్రం 6: 30 గంటలకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సినీనటి రాశి, అస్మీ హాల్ గోవిందా దాసుల వంశస్థులు ప్రముఖ సంగీత విద్వాంసులు రాయచూరు శేషగిరి దాస్ చే భక్తి సంగీత విభావరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి జిల్లాలోని ప్రజలందరూ నిర్ణీత సమయానికి హాజరుకావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.




## భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం

**నారాయణపేట టౌన్ మార్చి 23( వుదయం ప్రతినిధి)** భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర సిఐటియు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సంఘాల ఆధ్వర్యంలో సోమవారం 20 మంది రక్తదానం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం మాట్లాడుతూ భారతదేశమును పరాయి పాలన నుంచి విడిపించేందుకు తమ ప్రాణాలను తృణ ప్రాణంగా వదిలిన యువకిశోరాలు భగత్ సింగ్ రాజు, గురు సుక్దేవులని వారి ఆశయాల కోసం నేటి యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. 1928 సంవత్సరంలో హిందుస్థాన్ రిపబ్లికం అసోసియేషన్కు సోషలిస్టు పదాన్ని చేర్చి దాన్ని హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లిక్ అసోసియేషన్ సంస్థగా మార్పు చేసిన అంశంలో భగత్ సింగ్ పాత్ర ప్రముఖమైనదని అన్నారు. భారతదేశంలో సోషలిజం రావాలని భగత్ సింగ్ కలలుగన్నారని అయితే నేటి పాలకులు భగత్ సింగ్ ను మాటల్లో పొగుడుతూ చేతుల్లో భగత్ సింగ్ ఆశయాలకు నీళ్లు వదులుతున్నారని విమర్శించారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమే నిజమైన భగత్ సింగ్ వారసత్వాన్ని కొనసాగించిన వారమవుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి కే కాశప్ప, రైతు సంఘం జిల్లా నాయకులు గుండెగారి దస్తప్ప, సిఐటియు జిల్లా నాయకులు నరహరి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మహమ్మద్ అలీ, గోటూర్ మల్లేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు భీంరాజ్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ



**నారాయణపేట మార్చి 23( వుదయం ప్రతినిధి)** నారాయణపేట మండలం అపిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం మహిళా సమైక్య భవన నిర్మాణానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి భూమి పూజ నిర్వహించా రు.స్థానిక పాత ప్రాథమిక పాఠశాల దగ్గర గ్రామ మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలీస్ వెంకటరెడ్డి,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా రోడ్డు మలుపులు



**ఊరుకొండ న్యూస్ 23 వుదయం ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం. ఊరుకొండ పేట గ్రామ శివారులో ప్రమాదకరంగా మారిన కల్వేట్ మూలమలుపును సంబంధిత అధికారులు వెడల్పు చేయగలరు. గతంలో ఎన్నో యాక్సిడెంట్లు జరిగినాయి. వెడల్పు చేయగలరని ఉర్కొండ పేట ప్రజలు ప్రయాణకులు. సంబంధిత అధికారులను కోరడం జరిగింది. కారు, బైక్ ఢీకొన్న ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమంగా ఉన్న ఘటన ఊరుకొండ పేటలో చోటుచేసుకుంది.

స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామ శివారులో ఈ ప్రమాదం జరిగింది. అదే గ్రామానికి చెందిన ప్రైవేట్ డ్రైవర్ ఎండి ఖుర్షీద్ బైక్‌పై ఊరుకొండ వైపు వెళ్తుండగా, వంగూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి తన కారులో వస్తున్నారు. రోడ్డు మూల మలుపు వద్ద ఇరు వాహనాలు ఢీకొనడంతో ఎండి ఖుర్షీద్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయనను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లో హాస్పిటల్ కీ తరలించినట్లు సమాచారం. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## హెచ్‌ఐవీ రహిత సమాజం కోసం సమన్వయంతో పనిచేయాలి

**డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య**

**హనుమకొండ మెడికల్, మార్చి 23 (వుదయం ప్రతినిధి) :** హెచ్ఐవి నియంత్రణలో వైద్య సిబ్బంది, కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఆదేశాల మేరకు సోమవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి గర్భిణీ స్త్రీ 12 వారాల లోపు ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రుల్లో తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్ష చేయించుకునేలా చూడాలి. ప్రైవేట్ వైద్యులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వలస వెళ్లే జనాభా, హై-రిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలి.

ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి, హెచ్‌బిఏవన్ సి, సిఫిలిస్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని చర్చించారు. స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలను సమీక్షించిన డీఎంహెచ్ఓ, ఫాలో-అప్ కేసుల విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ ఎన్. స్వప్న మాధురి, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, వివిధ స్వచ్ఛంద సంస్థల (మారి, ట్రకర్స్, వర్డ్, కరుణ మైత్రి పాజిటివ్ నెట్వర్క్, సంపూర్ణ సురక్ష కేంద్రం) ప్రతినిధులు, ఐసిటిసి కౌన్సిలర్లు పాల్గొన్నారు.